# చిలకపలుకు

ఉంగుటూరు శ్రీలక్ష్మి




ఆఫీసు నుంచి వచ్చి ఉత్తరీయం కొంకెకి తగిలించి "ఇంట్లో అందరూ కట్టకట్టుకొని ఎక్కడికో పోయినట్లున్నారే!" అన్నాడు శర్మ.

అమృతం లోపల నుంచి వచ్చి "నేనెక్కడికి పోతాను. పిల్లలు బడికెడతారు - మీరు ఆఫీసు కెళతారు. నేను మాత్రం బల్లిలా ఇంటి గోడల నానుకొని తిరుగుతూ ఉంటాను" అంది.

శర్మ అమృతం వంక చూశాడు. అప్పుడే స్నానం చేసి ఉతికిన చీర కట్టుకొని పొడుగ్గా తిలకం దిద్దుకొంది అమృతం.

"ఏం? చాలా తీరుబడిగా ఉన్నట్లున్నావే!" అన్నాడు శర్మ.

"ఆ! మీరు పెట్టిన నౌకర్లందరూ కాళ్ళు కింద పెట్టనీయకుండా పనిచేస్తున్నారుగా."

"నౌకర్లకి కొంప అప్పచెపుతే ఇహ అయినట్లే - అని పేపరు తీసుకు పడక కుర్చీ గుమ్మం దాకా లాక్కుని కూర్చున్నాడు శర్మ. లోపల గిన్నెలు టకటక శబ్దాలు వినిపించాయి. ఇంటావిడ ఇక్కడే వుంది ఇదేం చిత్రం అనుకొని కనుబొమ లెగరేసి భార్యని మౌనంగా ప్రశ్నించాడు.

"మా పిన తల్లి వచ్చిందండీ' అంది అమృతం.

"చెప్పవేం మరి - పుట్టింటి వేపు వాళ్ళు వస్తే సరి మొఖం చింకి చేటంత అవుతుంది" అన్నాడు శర్మ. ఆపాటికి అమృతం లోపలికి వెళ్ళిపోయింది.

* * *

మర్నాడు ఏడు గంటలు అయి అవకుండానే గుమ్మం దగ్గిర తచ్చాడాడు శర్మ. వంటింట్లో పీట వేసి కంచం పెట్టి మంచి నీళ్ళ మర చెంబు మీద గ్లాసు బోర్లించి ఉంది. పెరటి వేపు మెట్ల మీద గోడ పక్కగా నుంచున్న ఒకావిడ చీర చెరగు మాత్రం కనిపిస్తోంది. దోరగా వేగిన వడియాలు కందిపొడి, మరొక పక్క కంచంలో వేగించి జీలకర్ర కారం జల్లిన అరటి కాయ కూర, కొత్తిమీర వేసి, ఘాటుగా పోపు వేసి కాచిన చారు వాసనలు - తృప్తిగా తల ఎత్తకుండా భోం చేశాడు శర్మ. అమృతం ఎదురుగా నిలబడి అతను ఒక ఐటమ్ పూర్తి చేస్తూండగానే మళ్ళీ మళ్ళీ వేస్తూ తినిపించింది. ఇవాళ భర్త భోజనం బాగుందని తప్పకుండా అంటాడేమో అని ఎదురు చూచింది. శర్మ మామూలు ప్రకారం వెనక్కి జారగిలబడి రెండు చేతులూ ఊపుతూ "మా ఆఫీసరు బడుద్ధాయి ఉన్నాడు చూశావు, ఇంటికే వెళ్ళడు," వాడు పోయి ఛస్తే గదా నేను కదలడానికి - పొద్దున ప్రైవేటు పని మీద ఆరుగంటలకే వెళ్ళానా! వళ్ళంతా చితక కొట్టినట్లుంది అమృతం పడుకుంటే గాని లాభం లేదు" అన్నాడు.

కుటుంబానికి సంబంధించిన సలహా సంప్రదింపుగాని, భోజనం బాగుందని రెండు మెచ్చుకోలు శబ్దాలుగాని అతని మాటల్లో విందామని అమృతం ఎదురుచూసింది. అమృతానికి రోజూ నిరాశ, నిస్పృహల విందులే, సిరి ఏడుస్తోంది - హరి పట్టలేని అల్లరి చేస్తున్నాడు. పది నిముషాలు పిల్లలిద్దర్ని పట్టుకొంటే స్థిమితంగా తను, పిన్ని అనం తిందామని అనుకుంది. తన భోజనం సంగతి శర్మ మనస్సులో లేదని, రానేరాదని రూఢి చేసుకొన్న అమృతం - "మీరు వెళ్ళి పడుకోండి. పిల్లల్ని నిద్ర పుచ్చాకనే - మేం

అన్నం తింటాం లెండి" అంది. ఆ మాట కోసమే ఎదురు చూస్తున్న శర్మ మంచం ఎక్కి మూడంకె వేశాడు.

పనులన్నీ అయి వంటిల్లు చక్క బెట్టుకొని పిన్నికి నవ్వారు మంచం వాల్చి పక్క వేసి గదిలోకి వచ్చింది అమృతం. అప్పటికే శర్మ నిద్ర కన్నెలతో సరాగాలాడుతున్నాడు. నెమ్మదిగా పక్కన చేరి.

"పండగ వస్తోందండీ!" అంది అమృతం.

"అయితే నన్నేం చేయమంటావ్."

"పిల్లలకి బట్టలు కుట్టించవద్దూ - ఆడపిల్లలకి అలంకారాలు చేయకపోతే - ఆలుకు ముగ్గు లేని ఇల్లులా ఉంటారు" అంది అమృతం.

"ఆ సంగతి నిద్రలేపి చెప్పాలా! అయినా నా దగ్గర రొఖ్ఖం తక్కువగా ఉంది పడుకో" అని అటు తిరిగాడు శర్మ.


✳ ✳ ✳

భోగి పండుగ రానే వచ్చింది. శర్మ స్నేహితుడు వర్మతో కలసి వీధి గదిలో కూర్చుని ఎవరెవర్నో విమర్శిస్తూ ఆనందిస్తున్నారు. అమృతం అదృష్టం ఏమిటో కాని పిల్లలు స్వర్గ ప్రతిమల్లా ఉంటారు. వాళ్ళ వంటి మీద పాత బట్టవేసినా పట్టు బట్టలా మెరుస్తుంది. అమృతానికి జీవితంలో వచ్చే పండుగలన్నీ మైలు రాళ్ళలా అనిపిస్తాయి. అక్కడ ఒకింతసేపు నిలబడి - ఇల్లంతా మెరిసేలా కడిగి పిండి వంటలు చేసుకొని - కొత్త బట్టలు కట్టుకుని ఆనందపడాలి. పిల్లలకి పండగలకి కొత్త బట్టలు కుట్టించకపోతే తప్పు చేసినట్లు బాధ పడుతుంది. ఆ సంగతే పిన్నితో అంటే అతను ఇయ్యకపోతే మనమే ఏదో చేద్దాం అని నెలసరి సరుకుల లిస్టు అంతా సవరించి తగ్గించి ముఖ్యమైనవి తెప్పించి మిగిలిన డబ్బులతో బట్టలు తెప్పించి పిల్లలిద్దర్నీ వెంట బెట్టుకొని వెళ్ళి టైలరుకు ఇచ్చి వచ్చింది పిన్ని. అమృతం సంతోషపడి "ఈ మాత్రం సంప్రదింపు నాకూ మా ఆయనకి లేదు కదా! పిన్నీ పండగ వస్తోందంటే భూతం వచ్చినట్లుంటుంది. ఒక్కదాన్నే సతమత మవుతుంటాను. నువ్వు ఉన్నావు కనక ఉపాయం చెప్పావు" అంది.

"కుట్టు కూలి ఇవ్వడం కోసం నువ్వేమీ గొడవ పడకులే! నే సర్దుతాను" అంది.

భోగి పండుగ నాటికి కొత్త బట్టలు వచ్చాయి. క్రితం రోజే పిన్ని కజ్జికాయలు - జంతికలు చేసింది. ఇల్లు - వాకిలి కడిగి ముగ్గులు పెట్టారు. పొద్దుటే పిల్లలకి తలంట్లు పోసి జుత్తు దువ్వి - బొట్లు పెట్టి కళ్ళ చివరల కాటుక రేఖలు దిద్ది - గొలుసులు గాజులు వేసి, కొత్త గౌనులు వేసి తృప్తిగా చూసుకొంది అమృతం. నా పిల్లల్ని నేను బాగానే పెంచుతున్నాను అనుకొంది.

"పొండే - సావిట్లో మీ వర్మ బాబాయి, నాన్న



**దశ తిరిగిన ఇషాగోపికర్**

రామ్‌గోపాల్ వర్మ చిత్రం 'కంపెనీ'లో 'ఖలాష్' పాటకు డాన్స్ చేసి ప్రేక్షకులను అమితంగా అలరించిన ఇషాగోపికర్‌కు ఉన్నట్లుండి అదృష్టం కలిసి వచ్చింది. ఇషా బాలీవుడ్‌లో ప్రవేశించిన తొలిరోజుల్లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంది. ఆ తరువాత దక్షిణాది చిత్రాల్లో నటించినప్పటికీ ఇండస్ట్రీలో పెద్దగా స్పందన కనిపించలేదు. తిరిగి రామ్‌గోపాల్‌వర్మ చిత్రంతో బలం పుంజుకున్న ఇషా ప్రస్తుతం బిజీ ఆర్టిస్ట్‌గా మారబోతోంది.

సొరకాయలు కోసి పచ్చిమిరప కాయలు కలిపి అమ్ముతున్నారు. కొత్త గౌనులు చూపించి రండి" అని తోసింది. పిల్లలు హాలులో కొచ్చి ఎక్కాలు అప్పచెప్పే శిష్యుల్లా నుంచున్నారు. శర్మ వాళ్ళ వంక చూడలేదు. పెద్ద పిల్ల ధైర్యం చేసి "నాన్నా! మమ్మల్ని చూడు" అంది. ఆయన తలెత్తి చూచి వర్మవేపుకు తిరిగి "చూడవోయ్ మా శాల్తీలు. తిరగేసిన తాబేళ్ళలా మొఖాలు వీళ్ళూను" అన్నాడు. "ఏం ఉపమానం వెతికావోయ్" అని మొఖం పక్కకి తిప్పుకొన్నాడు వర్మ. పిల్లలకదేమీ అర్థం కాక లోపలికి తుర్రుమన్నారు.

✳ ✳ ✳

పండగ నాడు భోజనం చేసి హాయిగా నిద్ర పోయి మధ్యాహ్నం లైబ్రరీకెళ్ళే ముందు - కజ్జికాయలు జంతికలు సేవించి వెళ్ళాడు శర్మ.

పిన్ని అడిగింది "అమృతం కజ్జికాయలు తిని ఏమన్నాడే మీ ఆయన గసగసాలు, నువ్వుపప్పు వేసి చేశాను కదా! పై తోపు కూడా కరకర వచ్చి నాబోటి దానికి కూడా నమలడానికి సులువుగా ఉన్నాయి" అంది.

అవును పిన్ని అసలు నమలడం ఎందుకు? నోట్లో పెట్టుకొంటే కరిగిపోయి మెత్తగా గొంతుకలోకి జారిపోతున్నాయి. నీ చేతి వంటే వేరు పిన్నీ, ఓపికగా రెండు రకాలుగా చేశావు. మొన్నటికి మొన్న మువ్వ వంకాయ కారం పెట్టి చేశావా అన్నం అంతా ఆయన దానితోనే తిన్నారు." అంది అమృతం.

పిన్ని వచ్చిన దగ్గర నుంచి అమృతం మొఖం కళకళలాడుతోంది. ఎందుకంటె వంట పని లేదు. పిన్ని చకచకా రోజుకో రకం వంట టైముకి వండి పెడ్తున్నది రెండు రోజుల ముందే రేపు అది చేద్దాం. ఎల్లుండి ఇది చేద్దాం అని చెప్పడంతో తను కూరలు తెప్పించి పెట్టేయడం, మళ్ళీ వంటింటి ముఖం చూడాల్సిన అవసరం లేదు. ఎప్పుడన్నా వెళ్ళి ఒక పని అందుకోబోతే "వెళ్ళు వెళ్ళు నేనున్నన్నాళ్ళూ వంటింటి పని నాకు వదిలెయ్యి - నువ్వు మీ ఆయన పని, పిల్లల పని చూసుకో" అని తోసి వేసేది. నాలుగు రోజులయేసరికి భర్త వేపు నుంచి వంటల గురించి వంకలు రాకపోయే సరికి అమృతం వంట పని నిజంగానే వదిలేసింది.

భర్తకి అన్నం వడ్డించేందుకు మాత్రం వెళ్ళేది. నెల రోజులు ఉంది పిన్ని. రోజుకు రోజు శర్మ ఒక్కనాడన్నా మాట్లాడతాడేమోనని ఎదురు చూచింది. ఎంత రుచిగా వండి పెడితే అంత తొందరగా తిని వెళ్ళిపోతున్నాడేగాని ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. ఈ విషయం కదిపితే చిటపటలాడతాడని ఊరుకొంది అమృతం.

చివరికి పిన్ని ప్రయాణం నిశ్చయం అయింది. అమృతం మనసు మనసులో లేదు. రేపటి నుంచి తనొక్కత్తే ఆ వంటింట్లో గిన్నెలతో యుద్ధం చేయాలి. పిన్ని వెళ్తూ వెళ్తూ పిండి వంటలు - పచ్చళ్ళు చేసి, దుప్పట్లు, తుళ్ళు ఉతికి ఎన్నో పనులు చేసి పెట్టింది. ఎన్ని చేసినా సంసారం అడుగులేని గొయ్యి ఇంతలో అన్నీ అయిపోతాయి మళ్ళీ మొదలు.

పిన్ని రెండు గంటల బస్‌కి వెళ్ళిపోతోంది. శర్మ వచ్చి భోం చేసి వాకిట్లో పడక కుర్చీలో పడుకొని పేపరు చదువుతున్నాడు. పిన్ని వంటింట్లోంచే పిల్ల లిద్దర్ని పిలిచి "బాగా చదువుకోండి - అమ్మని ఏడిపించకుండా అన్నంతినండి, దెబ్బలాడుకోకండి" అని నీతులు చెప్పి తలో రెండు రూపాయలు చేతిలో పెట్టి అమృతాన్ని అక్కున చేర్చుకొని కదలలేక కదలలేక కదలింది. వాకిట్లో కొచ్చాక చెట్ల సంరక్షణ విషయంలో అమృతానికి సలహాలిస్తూ నిలబడింది. శర్మ తల ఎత్తలేదు చూడలేదు. రెండుసార్లు పొడిదగ్గులు దగ్గి "వస్తానే అమృతం" అంటూనే పది నిముషాలు నుంచుంది. శర్మ తల ఎత్త లేదు. పిన్నిని బస్ ఎక్కించి రావడానికి పక్క వాళ్ళ పిల్లవాడు వచ్చాడు. పిన్నికి కోపం వచ్చింది. ఏం పెద్ద మనిషి ఇంటికివచ్చినపుడు పలకరించలేదు. రోజా వండి

- డా॥ 'వాస్తురత్న' ప్రసాద్‌రెడ్డి



# దేవాలయాలు - వాస్తు దోషాలు

## వాస్తు దోషం లేకుండా మీ ఇళ్ళను నిర్మించుకోండి, ఆరోగ్యంగా - ఆనందంగా జీవించండి


పవిత్ర దేవాలయాలయిన తిరుమలలో గుడి ప్రహరీలోపల ఈశాన్యంలో నిర్మించిన నిర్మాణం వలన, పుట్టపర్తిలో శ్రీ సత్యసాయిబాబా వారి ప్రశాంతి నిలయంలో ఈశాన్యంలోని గృహ సముదాయం నిర్మాణం వలన ఒకదాని తర్వాత ఒకటి అనర్థాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందేగదా! ఆవిధంగానే గాకుండా కొన్ని దేవాలయాల రాజగోపురాలు తూర్పు ప్రహరీదాటి ముందుకు రావడం వలన కూడా మంచిది కాదని క్రింది పటము ద్వారా గ్రహించగలరు.


**తూర్పు :** ఇది కూడా ఈశాన్యంలాగే పవిత్రమైనది, సున్నితమయినది. ముఖ్యంగా దీని ప్రభావం ఆ ఇంటి మగ సంతతిపై చూపుతుంది. శాస్త్రపరంగా తూర్పు దిశలో ఖాళీస్థలము ఎక్కువగా ఏర్పడినపుడు ఆ ఇంట ఆర్థిక - ఆరోగ్యాలకు లోటు వుండదు. తూర్పుభాగం ఎంత ఎత్తు తక్కువగా ఉంటే అంత యజమానికి, మగసంతానానికి కీర్తి ప్రతిష్ఠలు మెరుగవుతాయి.

**ఆగ్నేయం :** ఆగ్నేయ స్థలాలు, ఆగ్నేయ బ్లాకులు (తూర్పు-దక్షిణ వీధులు కలిగినవి) వాస్తు బలం తక్కువ కలిగివుంటాయి. శాస్త్రానువిధముగా నిర్మాణం జరిపిన ఎడల ఎలాటి బాధలు రావడానికి ఆస్కారం లేదు. అపార్ట్‌మెంట్లలోని ఆగ్నేయం బ్లాకుగల ప్లాటుగలవారు ఏదోవిధమైన యాక్సిడెంట్లకి గురికాక తప్పదని నా పరిశీలనలో తేలిన విషయము.

**దక్షిణం :** ఈ దక్షిణ దిశ భాగం ఫలితాలు స్త్రీలపైనే దాని ప్రభావం చూపిస్తుంది. దక్షిణ భాగం మెరకగా ఏర్పాటు చేయడం చాలా ఉత్తమం. దక్షిణవైపు వీధిగల ఇంటిలోని వాడుకనీరు, మొదట నైఋతి నుండి ఈశాన్యానికి వెళ్ళి అచ్చటినుండి దక్షిణ ఆగ్నేయంగా బయటికి వెళ్ళడం చాలా ముఖ్యం. దక్షిణదిశలో కాలువలు గనుక వున్నట్లయితే 2లేక 3 అడుగులు స్థలం వదిలి నిర్మాణం చేయాలి.

**నైఋతి :** యజమాని, యజమానురాలు, మొదటి కుమారునిపై నైఋతి భాగం ఫలితాలు - ప్రభావం




చూపుతాయి. నైఋతి భాగం మెరకగా ఏర్పడటం ఎంతో ముఖ్యం. నైఋతిభాగంలో ఏదయినా నిర్మాణదోషాలు వున్నట్లయితే చాలా కాలం వరకు గృహస్థులు గమనించలేరు. గృహము లేక ఫ్యాక్టరీలు ఏదేని నిర్మాణములందు ఖచ్చితంగా మూలమట్టానికి ఈ నైఋతిభాగాన్ని ఏర్పరచాలి. తప్పనిసరిగా యజమాని బెడ్‌రూం నైఋతిలో వుండి తీరాలి.

**పశ్చిమం :** దీని ప్రభావం ఆ ఇంటి మగసంతతిపై వుంటుంది. ఇది కూడా దక్షిణ, నైఋతి దిశలలాగే మెరకలో వుండుట శ్రేష్ఠము. పశ్చిమ వీధిగలవారి ఇంటిలోని వాడుకనీరు మొత్తము పూర్తిగా ఈశాన్యం మూలకు వెళ్ళి అచ్చటినుండి పశ్చిమ వాయువ్యం ద్వారా బయటికి వెళ్ళడం ఉత్తమం. పశ్చిమ దిశవైపు కాలువలు గనుక వున్నట్లయితే ప్రహరీని నిర్మించి దాని నుండి కనీసం 2లేక 3 అడుగులు స్థలం వదలి నిర్మాణం చేసుకోవాలి.

**వాయువ్యం :** దీనిప్రభావం ఆ ఇంటి స్త్రీల మీద, మూడవ సంతతిపైన వుంటుంది. నైఋతి ఆగ్నేయ భాగాలకన్నా పల్లంగానూ, ఈశాన్య భాగానికన్నా ఎత్తుగానూ ఈ వాయువ్యభాగం వుండాలి. వాయువ్యదిశలందు తేడా ఏర్పడినచో శతృత్వాలకు కోర్టు గొడవలకు- దివాళతనానికి లోటుండదు కనుక శాస్త్రపరంగా జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరం.

**ఉత్తరం :** ఈ ఉత్తర దిశ ఫలాఫలాలు స్త్రీలపై - ధనం పైవుంటాయి. ఈశాన్యం, తూర్పు భాగాల వలే ఉత్తర భాగం కూడా పల్లంగా ఏర్పరచిన చాలా ఉత్తమం. సగభాగం అద్దెకు ఇచ్చే స్థితిలో యజమానులు ఉత్తరభాగంలోనే నివాసము వుండుట ఉత్తమోత్తమము. నా పరిశీలనలో అన్ని దిశలకన్నా ఉత్తమమయినది ఈ ఉత్తర భాగము అని నా ఉద్దేశ్యము. ముఖ్యంగా ఉత్తరం బజారులోకి వచ్చాక నడక తూర్పుగా సాగితీరాలి. ఈ ఉత్తర భాగాన్ని కూడా పవిత్రంగా చూసుకుంటూ నిర్మాణం చేయడం సర్వదా సుఖప్రదము.

*(మిగతా వైవారం)*

వాస్తు విజ్ఞానానికి సంబంధించి పాఠకులు తమ ప్రశ్నలని ఈ కింది చిరునామాకి పంపి సమాధానాలు పొందవచ్చు :

**డా॥ 'వాస్తురత్న' ప్రసాద్‌రెడ్డి,**
**సాయిశ్రీ గృహలక్ష్మి వాస్తు ప్లానర్స్,**
**నార్నె టవర్స్, సాయిబాబా రోడ్,**
**గుంటూరు - 522 007. ఫోన్: 0863-358655**

---

పెడ్తాంటే ఒక్క రోజయినా బాగా వండారు అనలేదు. నాల్గురోజులు పోతే చనువు అవుతుంది మాట్లాడతాడు అనుకుంది నెల రోజులయినా నోటి ముత్యాలు రాలలేదు. పోనీలే వెళ్తున్నానని చెప్పి వెళ్దామనుకొంది. అతనికే అంత గర్వం అయితే పలకరించడానికి నాకేం ఖర్మ అని రిక్షా ఎక్కి వెళ్దామని రిక్షా దాకా వెళ్ళింది. మళ్ళీ మనసు వప్పక వెనక్కి నడిచి వరండాలో కొచ్చి శర్మకి ఎదురుగా నిలబడింది.

"ఏమయ్యా! శర్మా! నీకిదేమన్నా భావ్యంగా ఉందా! వచ్చి నెల రోజులయినా ఒక్క మాటన్నా మాట్లాడావు కాదు. రకరకాల వంటలు నీకిష్టమైనవన్నీ మీ ఆవిణ్ణి అడిగి చేసి పెడితే శుభ్రంగా తిన్నావు కాని బావున్నాయత్తయ్యగారూ అంటే నీ సొమ్మేం పోయింది? నా పిల్ల మీద మమకారం కొద్దీ ఇన్నాళ్ళున్నాను ఊడిగం చేశాను కానీ నువ్వు కూడా ఆప్యాయంగా రెండు మాటలు మాట్లాడితే ఎంతో ఆనందించే దాన్ని. నువ్వలా మౌనిలా కూర్చుంటే ఎవరికైనా మీ యింటికి రాబుద్ధి వేస్తుందా? యజమాని అన్న తరువాత ఎవరేనా ఇంటికి వస్తే రండి కూర్చోండి - నాల్గు రోజులుండండి" అనాలి. భలే వాడివయ్యా! నీకింత గర్వం అని నాకేం తెలుసు. ఏదో నేను గనక సర్దుకుపోయాను. అయినా వెళ్ళేటప్పుడు నీ తప్పు నీకు ఎత్తి చూపకుండా వెళ్ళ బుద్ధి కాలేదు. ఇంకెప్పుడూ ఇలా చేయకు. నోరు విప్పి మాట్లాడుతూ వుండు. నువ్వు ఎంత గొప్పవాడివయినా నీ అతిథుల ముందు నమ్రతగా ఉండాల్సిందే - వస్తానే అమృతం అని గబగబా రిక్షా ఎక్కి వెళ్ళిపోయింది.

"బాగా చెప్పావు పిన్నీ నేను చేయలేని పని నీవు చేశావు. నాకళ్ళు చల్లగా ఉన్నాయి." అనుకొంది అమృతం.

తన మాటలకి ఇంత విలువ ఉంటుందని ఇంటికి వచ్చిన వాళ్ళు తను మాట్లాడకబోతే చిన్న బుచ్చుకొంటారని శర్మకి పిన్ని మాటలతో అప్పుడైనా తెలిసిందో లేదో అతన్ని పుట్టించిన బ్రహ్మకే తెలియాలి. అతని నోట్లోంచి చిలుకపలుకులు రాలడం ప్రారంభించాయేమో! ❋